# భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా శ్రీ సంతాన నాగ శివ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో కొలువైన శ్రీ సంతాన నాగ శివ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నాలుగో వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తి భావంతో ఘనంగా నిర్వహించారు. ఆలయం భక్తులతో కిటకిటలాడగా, గ్రామం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ముందుగా గణపతి పూజ నిర్వహించి, అనంతరం నవగ్రహ పూజ, బ్రహ్మాది మండప పూజ, కలశ పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేవతా హోమాలు, బలి ప్రదానం, పూర్ణాహుతి వంటి కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణల నడుమ సాగాయి. అర్చకులు మురళీ శర్మ స్వామి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి భక్తులకు ఆశీర్వచనం అందించారు. వార్షికోత్సవ సందర్భంగా స్వామివారిని విశేష పుష్పాలంకరణతో అలంకరించగా, భక్తులు స్వామివారి దివ్య రూపాన్ని దర్శించి పరవశించారు. ఆలయ ప్రాంగణమంతా వేద మంత్రాలు, భక్తి గీతాలతో మార్మోగింది. ప్రత్యేక అలంకరణలు, దీపాల వెలుగులతో ఆలయం మరింత శోభాయమానంగా దర్శనమిచ్చింది. ఈ కార్యక్రమానికి శ్రీరాములపల్లి గ్రామ ప్రజలతో పాటు ఇల్లందకుంట మండలంలోని వివిధ గ్రామాలు, పరిసర మండలాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ కుటుంబాల సుఖసంతోషాలు, శాంతి సమృద్ధి కోసం స్వామివారిని ప్రార్థించారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. మటికే రమేష్, గుండా కేదారి, ఇంగిలే రమేష్, ఇంగిలే రామారావు, లక్ష్మయ్య, గుత్తికొండ పవన్, ఇటికాల శ్రీనివాస్, ఇంగిలే రవీందర్, కౌడగాని రవి, మేకల సురేష్, మేకల నరేష్ తదితరులు ఏర్పాట్లను సమర్థంగా నిర్వహించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. వార్షికోత్సవం విజయవంతంగా ముగియడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను పెంపొందిస్తాయని, ఆధ్యాత్మిక భావనలను మరింత బలోపేతం చేస్తాయని గ్రామ పెద్దలు తెలిపారు



# దేశరాజుపల్లె సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

**ఎమ్మెల్సీ డా. బాల్మూర్ వెంకట్ సమక్షంలో పార్టీలోకి ఆహ్వానం**

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్:** కమలాపూర్ మండలం దేశరాజుపల్లె గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన మిట్టపల్లి మహేశ్వరి కుమారస్వామి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్సీ, టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ బాల్మూర్ వెంకట్ సమక్షంలో ఆమెకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డా. బాల్మూర్ వెంకట్ మాట్లాడుతూ ప్రజల నమ్మకంతో గెలిచిన తెలిపారు. దేశరాజుపల్లె గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, సముద్రాల రమేష్, సముద్రాల ఇస్తారి, పోతనబోయిన రాజకుమార్, సముద్రాల రమేష్ బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# జిల్లా లో గంజాయి నిర్మూలన,రవాణాకు పక్కా ప్రణాళిక

**గంజాయి నివారణకు మండల స్థాయి కమిటీలు తప్పనిసరిగా ఏర్పాటు పాటించాలి**

**గ్రామస్థాయి, హ్యాబిటేషన్ వైజ్ సర్వే నిర్వహించాలి.**

**జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** ఏ ఎస్ ఆర్ జిల్లా(పాడేరు ): డిసెంబర్: 15. జిల్లాలో గంజాయి రవాణా, నిర్మూలనకు పక్కా ప్రణాళికలు తయారు చేయాలని, మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్, వ్యవసాయ శాఖ, అటవీశాఖ, ఉద్యాన, వైద్య, విద్య, ఐ సి డి ఎస్, డిఆర్డిఏ, ట్రైబల్ వెల్ఫేర్, ఎక్సైజ్, బ్యాంక్, అధికారులతో గంజాయి నిర్మూలన కు సంబంధిత శాఖల కార్యాచరణ ప్రణాళిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న కార్యాచరణ ప్రణాళిక అంశాల అమలుపై పనితీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతం నుండి గంజాయి రవాణా చేయడం చాలా కష్టం అనే పరిస్థితిని తీసుకురావాలని పేర్కొన్నారు. జిల్లా లో ఏ ప్రాంతాల నుండి ఎక్కువ గంజాయి రవాణా అవుతుందా ని పోలీసు,ఎక్సైజ్ సకల అధికారులనుండి అరా తీశారు. ప్రతి నెల నిర్వహించే సమావేశానికి గ్రౌండ్ స్థాయి నుండి రూపకల్పన చేసి ప్రణాళికతో పాటు నిర్మూ, గ్రామసభలు నిర్వహణ, పిల్లలకు వారి తల్లిదండ్రులకు అవగాహన పనితీరుపై సూచికల డేటాతో రావాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. గ్రామాలలో రైతులు ఎవరు ఏ పంట పండిస్తున్నారో, వ్యవసాయ సంబంధిత శాఖలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్పుడే అధికారులకుగంజాయి పంట పై ప్రజల అవగాహన కల్పించి, దానివల్ల కలిగే అనార్థాలుపై తెలియజేయవచ్చు అన్నారు. సులభతర పంటలకు పై అవగాహన కల్పించి రోజువారి ఆదాయం వచ్చే విధంగా పంటలపై వివరించాలన్నారు. వ్యవసాయ ఇతర పంటలు కాకుండా



బదులుగా ప్రత్యమ్మాయ పంటలపై ఎంతమంది రైతులకి కల్పించారని ఆరా తీశారు. జిల్లాలో వన్నరబుల్ గ్రామాలు మీద ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించారు. పాఠశాలల్లో, కాలేజస్ లో ఫిర్యాదులు బాక్స్ పెట్టారాని, ఫిర్యాదులు ఏమైనా వచ్చాయా చర్యలు తీసుకుంటున్న విధానంపై ఆరా తీశారు. ఫిర్యాదు బాక్సులపై వచ్చిన ఫిర్యాదులను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, ఎంఈఓ లు ఏ టి డబ్ల్యూ వాటిపై పర్యవేక్షణ ఉండేలా చూడాలన్నారు. గంజాయి వినియోగంపై పిల్లలకు వారి తల్లిదండ్రులకు వారానికి ఒకటి లేదా రెండు సెషన్స్ పై వాటి వల్ల జరిగే అనర్థాలపై సూచించాలన్నారు. యువత గంజాయి వాడకంపై ఆకర్షిస్తున్నా కారణాలు వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిగ్రీ, ఇంటర్ కళాశాలలో, ఆశ్రమ పాఠశాల, కేజీబీవి పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల పై దృష్టి పెట్టి పక్కదారులకు వెళ్లకుండా, రూపొందించి, విద్యార్థుల ఖాళీ సమయంలో స్వయం ఉపాధి శిక్షణలో నిమగ్నమై ఉండేటట్లు చూడాలని ఆదేశించారు. విద్యాసంస్థల్లో స్పోర్ట్స్ క్లబ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల ప్రవర్తన పై కాలేజ్ ఉపాధ్యాయులు గ్రహించేలా సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో యూత్ క్లబ్ ఏర్పాటు చేసి యువతను పాజిటివిటీ వైపు నడిపించే దిశగా నిమగ్నం చేయాలని సూచించారు. ఆదివాసి సేవా కేంద్రాల సిబ్బందికి గంజాయి సాగు, రవాణా గుర్తించేలాగా శిక్షణ ఇప్పించాలని గిరిజన సంక్షేమ శాఖకు ఆదేశించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్



మాట్లాడుతూ గంజాయి సాగు చేసిన, రవాణా చేసిన వారిపై మరియు బంధువులపై నిఘా ఉంటుందని తెలిపారు. ఏజెన్సీ పరిసర ప్రాంతాల్లో ఎక్కడకక్కడ చెక్పోట్ల ఏర్పాటుచేసి ప్రతిష్టమైన నిఘా ఉందని తెలిపారు. సమాజంలో మార్పు రావాలంటే యువత మంచి మార్గంలో నడవాలని చెడు వ్యసనాలకు బానిస కాకుండా వారు నిర్దేశించిన లక్ష్యాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రం నుంచి వచ్చిన గంజాయి స్మగ్లర్లకు ఆశ్రయం కల్పించడం నేరమని, అలా చేసిన వారిపై చట్టరీ చర్యలు తప్పవని అన్నారు. బ్యాంకులలో నిరుద్యోగులు అతి పెద్ద మొత్తం లో నగదు జమ చేసిన నిఘా పెట్టాలని పేర్కొన్నారు. గంజాయి సాగు చేసిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలనిఅటవీ, ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖను ఆదేశించారు. గ్రామాలలో విఆర్వో, సెక్రటరీస్ వెల్ఫేర్ అధికారులు రెవెన్యూ అధికారులు వీటిపై పూర్తినిగా ఉంచాలని అన్నారు. ఈ సమావేశం అనంతరం గంజాయి స్మగ్లింగ్ నివారణకు సంబంధించిన గోడపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బి ఎస్ నంద్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్, జిల్లా విద్యాశాఖ అధికారి పై బ్రహ్మాజీ, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆర్ ఐ ఓ భీమ్ శంకర్, కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్,గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు పరిమళ, జిల్లా ఉద్యాన అధికారి కే బి కర్ణ, పాడేరు రంపచోడవరం చింతూరు ఫారెస్ట్, పోలీస్ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్బన్ ఇంటర్నేషనల్ స్కూల్ స్కిల్ ల్యాబ్స్ కార్యక్రమం విజయవంతం

**అస్త్రం, హైదరాబాద్:** గాజుల రామారంలో నూతనంగా ప్రారంభించిన అర్బన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవిష్కరించిన స్కిల్ ల్యాబ్స్ కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో కృషి చేసిన నిష్ణాతులు పాల్గొని విద్యార్థులకు, తల్లి దండ్రులకు విద్యావిధానాల మీద సహేతుకమైన అవగాహనను కల్పించారు గ్లోబల్ కెరీర్ కౌన్సెలర్ డా? మనీష్ జా ప్రసంగిస్తూ వర్తమాన విద్యావ్యవస్థలో విద్యార్థుల సామర్థ్యం - తల్లిదండ్రుల అవగాహన అనే అంశంపై వివరణాత్మక సందేశం ఇచ్చారు. మైరా అకాడమీకి చెందిన శ్రీమతి. దేవరాజ్ సుధ మాట్లాడుతూ ' కౌమార దశలో విద్యార్థుల ఆలోచనా విధానంలో మార్పులు అనే అంశంపై తమ అనుభవాలను పంచుకున్నారు. పాఠశాల ఫౌండర్, సి.ఇ.ఒ బండి సురేంద్ర నాయుడు గారు మాట్లాడుతూ "విద్యా విధానంలో వినూత్నమైన మార్పుల కోసమే ఈ పాఠశాలను నెలకొల్పామని తెలి-పారు. ఈ కార్య క్రమంలో డైరెక్టర్లు వీరేశం, ప్రియాంక, మౌనిష్ యాదవ్ మరియు బోదనా బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




# జనగామ అమ్మ క్యాంటీన్



**సామాన్యుడి అస్త్రం జనగామ** భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు జనగామ పద్మశాలి కళ్యాణ మండపం నిర్మాణ కమిటీ అధ్యక్షులు కేఎల్ఎన్ స్వామి జనగామ జిల్లా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణం చేసి మనవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్ వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు జనగామ జిల్లా ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించి నిత్యవసర సరుకులు బియ్యం కూరగాయలు అందించి మాన వత్వాన్ని చాటుకున్న కె.ఎల్.ఎన్ స్వామి జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు మరింత తనవంతు సహకారం అందిస్తానని మంచి కార్యక్రమానికి తన వంతు భాగస్వాములు చేసిన జనగామ అమ్మ ఫౌండేషన్ టీంను అభినందించారు ఈ సేవా కార్యక్రమంలో ధనమ్మ అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్, బింగి నరసింహులు, గునుగంటి నర్సింగరావు, అంబేద్కర్, గుగులోత్ ప్రభాకర్, ఎండి అఫ్రూచ్, ఉల్లంగులమణీ, కొయ్యడ విశ్వ, ఎండి అంజద్, గోలుకోండ శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# గానుగపహాడ్ బీజేపీ సర్పంచ్ గా శానబోయిన అనూష మహిపాల్ ఘన విజయం



**సామాన్యుడి అస్త్రం జనగామ** గెలిపించిన గ్రామస్తులందరికీ కృతజ్ఞతలు గానుగపహాడ్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మండలంలోని గానుగపహాడ్ గ్రామ సర్పంచ్ గా తనను గెలిపించినందుకు గాను గ్రామస్తులందరి సమస్యలను పరిష్కరిస్తానని, ప్రతి ఇంటి మనిషిగా గ్రామానికి ఏ సమస్య వచ్చిన ముందుండి పరిష్కరించడానికి కృషి చేస్తానని నూతన సర్పంచ్ శానబోయిన అనూష మహిపాల్ అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా,అభివృద్ధిలో మన గ్రామం ముందుండేలా పనిచేస్తానని అన్నారు.తనను గెలిపించిన గ్రామస్తులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మిన్నంటిన కాంగ్రెస్ ప్రచారం

**పాలకుర్తిలో జోరందుకున్న కమ్మగాని పుష్పలీల నాగయ్య గౌడ్ ప్రచారశీ**



**సామాన్యుడి అస్త్రం జనగామ** పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఊపందుకుంటోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కమ్మగాని పుష్పలీల నాగయ్య గౌడ్ నేతృత్వంలో గృహగృహ ప్రచారం చివరి రోజు కావడంతో విస్తృతంగా నిర్వహించారు. , వీధులు, కాలనీల్లో తిరుగుతూ ప్రజలతో నేరుగా మమేకమై పార్టీ విధానాలు, అభివృద్ధి సంకల్పాన్ని వివరించారు. ఈ సందర్భంగా కమ్మగాని పుష్పలీల నాగయ్య గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల పక్షాన నిలిచిన పార్టీ అని పేర్కొన్నారు. రైతులు, మహిళలు, యువత సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తుచేస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పాలన తప్పనిసరి అని అన్నారు. ప్రచారంలో మహిళా కాంగ్రెస్ నాయకులు కీలక పాత్ర పోషించారు. మహిళలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, ధరల పెరుగుదల, ఉపాధి సమస్యలు, విద్య, ఆరోగ్యం వంటి అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. మహిళలకు ఆర్థిక భద్రత కల్పించడమే కాంగ్రెస్ లక్ష్యమని ఈ సందర్భంగా వెల్లడించారు. కమ్మగాని పుష్పలీల నాగయ్య గౌడ్ మాట్లాడుతూ "పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే నా ధ్యేయం. ప్రజల ఆశీర్వాదంతో గెలిచి, ప్రతి కుటుంబానికి న్యాయం చేస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ గృహగృహ ప్రచార కార్యక్రమంలో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక సేవలే గెలిపించాయి





**సామాన్యుడి అస్త్రం జనగామ** 9వ వార్డు మెంబర్ దేవరకొండ మల్లేశం బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట గ్రామంలో గతంలో చేసిన సామాజిక సేవలు ప్రజలు గుర్తించి ఓటు వేసి గెలిపించారని బచ్చన్నపేట తొమ్మిదవ వార్డ్ మెంబర్ దేవరకొండ మల్లేశం అన్నారు. ఈ సందర్భంగా వారికి గ్రామంలో కొందరు వ్యక్తులు సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజాసేవ లక్ష్యంగా వార్డు మెంబర్ గా పోటీ చేయడం జరిగిందని ప్రజలు దీవించి గెలిపించారని వారికి ప్రత్యేక అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వార్డ్ సభ్యులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# హామీల వర్షం అభివృద్ధి శూన్యం

**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** వీణవంక చల్లూరు రోడ్డుపై బీఆర్ఎస్ పాలన వైఫల్యం ఎమ్మెల్యే మాటలకు ప్రజల నమ్మకం క్షీణింపు గుంతలే గ్యారంటీ అభివృద్ధి కేవలం ప్రచారం ఎన్నికలకే గుర్తుకొచ్చే వీణవంక! వీణవంక మండలం నుంచి చల్లూరు వరకు విస్తరించిన ప్రధాన రహదారి బీఆర్ఎస్ పాలన వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. కిలోమీటర్ల పొడవున గుంతలతో నిండిపోయిన ఈ రోడ్డు ప్రజల నిత్యజీవితాన్ని అస్తవ్యస్తం చేస్తుండగా, స్థానిక ఎమ్మెల్యే మాత్రం సమస్యను పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎన్నికల సమయంలో గొప్ప హామీలు ఇచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, గెలిచిన తర్వాత మాటలకే పరిమితమయ్యారని వీణవంక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రచార సభల్లో వినిపించిన అభివృద్ధి మాటలు, వాస్తవంలో మాత్రం గుంతల రోడ్లుగా మారాయని ఎద్దేవా చేస్తున్నారు. రోడ్డు దుస్థితి కారణంగా రైతులు పంటలను మార్కెట్‌కు తరలించలేక నష్టపోతున్నారని, విద్యార్థులు, ఉద్యోగులు ప్రతిరోజూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణాలు చేయాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. అయినా ప్రజా సమస్యలపై స్పందించకుండా రాజకీయ ప్రచారాలకే పరిమితమవడం బీఆర్ఎస్ పాలనకు తార్కాణమని



విమర్శిస్తున్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే గ్రామాలు గుర్తుకు వచ్చే పరిస్థితి ఇకనైనా మారాలని, అభివృద్ధి మాటల్లో కాకుండా పనుల్లో కనిపించాలని



వీణవంక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ప్రస్తుత . వచ్చే ఎన్నికల్లో గట్టి రాజకీయ సమాధానం తప్పదని స్పష్టంగా హెచ్చరిస్తున్నారు

# అభివృద్ధి వైపు కాంగ్రెస్ బెదిరింపుల వైపు బీఆర్ఎస్

**: వొడితల ప్రణవ్ తీవ్ర విమర్శలు**

**సామాన్యుడి అస్త్రం హుజురాబాద :** గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంటే, బీఆర్ఎస్ పార్టీ మాత్రం బెదిరింపుల రాజకీయాలకు పరిమితమైందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆరోపించారు. ఈ నెల 17న జరగనున్న మూడో విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.దసోమవారం ఆయన హుజూరాబాద్ మండలంలోని మాందాడిపల్లి, రాజపల్లి, పోతిరెడ్డి పేట, జూపాక, జమ్మికుంట మండలంలోని మడిపల్లి, వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు, యువకులు, గ్రామస్థులు డప్పు చప్పుళ్లతో, బాణాసంచా పేల్చుతూ, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ప్రచారం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ పదేళ్ల పాటు అధికారంలో ఉండి గ్రామాల్లోని మౌలిక సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన బీఆర్ఎస్ పార్టీ, ఎన్నికలు రాగానే అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. గ్రామాల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు



పట్టించుకోలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు కోల్పోయారని, బెదిరింపుల రాజకీయాలు చేయడం తప్ప నియోజకవర్గానికి చేసింది ఏమీలేదని కౌశిక్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై, ప్రజలపై బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని, కార్యకర్తలకు తాను అండగా ఉంటానని స్పష్టం చేశారు. "ఈ ప్రాంతంలో ఓడిపోతే వెంటనే మరో నియోజకవర్గానికి వెళ్లిపోయిన నాయకుడు మనకు అవసరమా? ఇక్కడ ప్రజలకు కష్టాలు వచ్చినప్పుడు అందుబాటులో లేని నాయకుడికి ఓటు వేయాలా?" అని ప్రణవ్ ప్రశ్నించారు. రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంలో తట్టెడు మట్టికూడా తీయని వ్యక్తి, రాబోయే మూడేళ్లలో ఏం చేస్తాడో ప్రజలు



ఆలోచించాలన్నారు. కౌశిక్ రెడ్డికే దిక్కు లేని పరిస్థితుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలకు ఎలాంటి ఉపయోగం ఉండదని, గ్రామాలకు నిజంగా మేలు చేసే నాయకులను ఎన్నుకున్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధికి అవసరమైన అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల 17న జరిగే మూడో విడత సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలంతా పెద్ద ఎత్తున పోలింగ్‌లో పాల్గొని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి బాట వేయాలని వొడితల ప్రణవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల స్థాయి నేతలు, కార్యకర్తలు, మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సురక్షిత పని వాతావరణమే లక్ష్యంగా
# కొండాపురం భూగర్భ గనిలో 56వ రక్షణ పక్షోత్సవాలు

**సామాన్యుడి అస్త్రంమణుగూరు:** తేదీ. 15.12.2025న, సింగరేణి 56వ రక్షణ పక్షోత్సవాల సందర్భంగా మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గనిని సందర్శించిన రక్షణ తనిఖీ బృందం. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఏరియా జీఎం దుర్గం రామచందర్ మరియు విశిష్ట అతిథి రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ బి. సైదులు, జీఎం(ఎన్విరాన్మెంట్), కార్పొరేట్ పాల్గొన్నారు. సింగరేణి 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గని ప్రాంగణంలో ప్రాజెక్టు అధికారి వేణు మాధవ్, అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన కార్మికులనుద్దేశించి మాట్లాడారు. రక్షణ తనిఖీ బృందం సందర్శన, కన్వీనర్ బి. సైదులు, జీఎం(ఎన్విరాన్మెంట్), కార్పొరేట్ నేతృత్వంలోని రక్షణ తనిఖీ బృందం కొండాపురం సందర్శించి... పని ప్రదేశాలు, వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం, అవగాహన కార్యక్రమాలు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ సందర్భంగా కార్మికులకు రక్షణపై అనేక ప్రశ్నలు అడిగి అవగాహన స్థాయిని తెలుసుకున్నారు. సింగరేణి కళాకారులు ప్రదర్శించిన "రక్షణ నీ బాధ్యత" లకు నాటిక అతిథులను ఆహ్వానితులను కార్మికులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రత్యేకించి ముఖ్య అతిథి ప్రశంసలు అందుకుంది. అనంతరం రెస్క్యూ టీం ఆధ్వర్యంలో ఎవరికైనా ఆకస్మికంగా గుండెపోటు వచ్చినప్పుడు ప్రాణాపాయం నుండి తప్పించేందుకు నిర్వహించే ప్రథమ చికిత్సలో భాగంగా సిపిఆర్ ప్రదర్శన అందరిలో అవగాహన పెంచే విధంగా సభ్యులు డెమో నిర్వహించారు. తనిఖీ బృందంలో సభ్యులు ప్రముఖ సింగరేణి వైద్యులు డాక్టర్ టి. సురేశ్ అడిగిన పలు ప్రశ్నలకు వారు సరైన సమాధానం ఇచ్చి తనిఖీ బృందం అభినందనలు అందుకున్నారు. కొండాపురం భూగర్భగనిలో ప్రమాదాల నివారణకు, ఎస్ ఓ పి మరియు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలులో చేపడుతున్న చర్యలపై తనిఖీ బృందం నిశితంగా పరిశీలించారు. రక్షణ పక్షోత్సవాల సందర్భంగా కొండాపురం గని ప్రాంగణం ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో



భాగంగా చివరిగా కొండాపురం గని ఉద్యోగులు రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ గారిని మరియు సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే పలు పోటీలలో పాల్గొన్న విజేతలుగా నిలిచిన వారికి అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కళాకారులకు మరియు పనిలో అత్యంత నైపుణ్యత ప్రదర్శించిన ఉద్యోగులకు కూడా అతిథుల చేత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో



పాల్గొన్నవారు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ డి. వెంకట రామారావు, డిజిఎం(పర్సనల్) అధికార ప్రతినిధి ఎస్. రమేష్, ఇంచార్జ్ ఏరియా ఇంజినీర్ వీరభద్రుడు, డిజిఎం(సివిల్) శివ ప్రసాద్, మేనేజర్ కొండాపురం పి. నరసింహ రావు, ఏఐటియూసి నాయకులు మేకల ఈశ్వర్, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు వి. మధన్ నాయక్, రక్షణ తనిఖీ బృందం సభ్యులు ఈ. పి. శ్రీనివాస్, శ్రీ ఎస్. శ్రీనివాస్, కే. వెంకట శ్రీను, బి. మహేందర్, ఎం. సునీల్ కుమార్, టి. సురేశ్, కే.వెంకట స్వామి, పి. సందీప్, కే. నాగ మోహన్ మరియు అధికారులు సేఫ్టీ అధికారి మధు బాబు, సంక్షేమ అధికారిని సాయి మౌనిక, కేపియూజి మైన్ పి ఏ రామ్ చందర్, పిట్ సేఫ్టీ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, సూపర్వైజర్లు, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 5 మందికి మించి గుమికూడితే నిషేధం

**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట** :కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని 5 మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో డిసెంబర్ 17, 2025 బుధవారం జరగనున్న మూడవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ భారతీయ నాగరిక్ సురక్ష సంహిత లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు విధిస్తూ



ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ మరియు వి. సైదాపూర్ మండలాల పరిధిలో ఈ నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని తెలిపారు. ఈ మండలాల్లో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం, సమావేశాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వులు డిసెంబర్ 15, 2025 (సోమవారం) సాయంత్రం 5:00 గంటల నుంచి డిసెంబర్ 17, 2025 (బుధవారం) రాత్రి 11:59 గంటల వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, జరిగేందుకు ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు

## అభివృద్ధి కోరే ఓటు అశోక్ వైపే ప్రజల అడుగు

**రాచపల్లిలో అశోక్ యాదవ్‌కు వెల్లువెత్తుతున్న ప్రజాభిమానము**

**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** రాచపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి టీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేస్తున్న అశోక్ యాదవ్ గెలుపు దిశగా దూసుకెళ్తున్నట్లు స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. గ్రామంలోని మొత్తం 2,300 మంది ఓటర్లలో అన్ని వర్గాల ప్రజలు ఆయనకు మద్దతుగా నిలుస్తుండటంతో భారీ మెజారిటీ ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కరోనా వంటి కష్టకాలంలో రాజకీయాలకు అతీతంగా రాచపల్లి ప్రజలకు అండగా నిలిచి సేవా కార్యక్రమాలు నిర్వహించిన అశోక్ యాదవ్‌పై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడింది. ప్రతి సమస్యకు



స్పందించే నాయకుడిగా ఆయనకు గ్రామంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. అభివృద్ధి బాటలో అశోక్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో గ్రామాభివృద్ధిని వేగవంతం చేయగల సమర్థ నాయకుడిగా అశోక్ ఎదిగారని గ్రామ పెద్దలు చెబుతున్నారు. రోడ్లు, తాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యల పరిష్కారం, సేవా కార్యక్రమాల్లో ముందుండి పనిచేయడం ప్రజాభిమానాన్ని ఆయన వైపు తిప్పింది. యువత మహిళల సంపూర్ణ మద్దతు గ్రామ యువత ఇంటింటి ప్రచారంతో పాటు సోషల్ మీడియా, బూత్ స్థాయి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటోంది. మహిళా సంఘాలకు అశోక్ అందించిన సహాయం, తాగునీటి సమస్యల పరిష్కారానికి చేసిన కృషి మహిళల్లో ప్రత్యేక ఆదరణను సంపాదించాయి. ఎన్నికల సందడి ఎన్నికలు సమీపిస్తుండటంతో రాచపల్లి గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. అశోక్‌కు పెరుగుతున్న ప్రజాభిమానంతో టీఆర్ఎస్ శ్రేణులు విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్నాయి. "గ్రామ అభివృద్ధికి అశోక్ తప్ప మరెవ్వరూ సరిపోరు. ఈసారి ఉంగరం గుర్తుదే గెలుపు" అని పార్టీ సీనియర్ నాయకులు స్పష్టం చేస్తున్నారు. రాచపల్లి అభివృద్ధికి కొత్త దిశ అశోక్ సర్పంచ్‌గా బాధ్యతలు చేపడితే మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ, తాగునీరు, విద్య, యువతకు ఉపాధి అవకాశాల్లో గణనీయమైన మార్పు వస్తుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల్లో కనిపిస్తున్న ఈ విశ్వాసమే అశోక్ విజయానికి బలమైన సంకేతమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా




**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట :** కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గడ్డి శ్రీనివాస్ ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గడ్డి శ్రీనివాస్ గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని ఉధృతం చేశారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా ప్రజల ముందుకు వెళ్తున్న ఆయన, కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను కోరుతున్నారు. ఈ సందర్భంగా గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ం గ్రామంలోని తూర్పువాడ సైడ్ కాలువను తక్షణమే పనులు చేపిస్తానని, వర్షాకాలంలో నీటితో మునిగిపోతున్న స్మశాన వాటికకు మరమ్మత్తులు చేయిస్తానని హామీ ఇచ్చారు. భూముల పట్టాలు, పెన్షన్ల మంజూరు, సదరం సర్టిఫికెట్లు వంటి పనులకు ఏ రూపాయి తీసుకోనని స్పష్టం చేశారు. గ్రామంలో కుటుంబాల మధ్య ఉన్న అన్నదమ్ముల, తండ్రి కొడుకుల గొడవలను ప్రోత్సహించనని, గ్రామపంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ సామాన్లు, బోరు మోటర్లు పోయినట్లయితే తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంకుడు గుంతల నిధులు, బాత్రూమ్ బిల్లులు ఎక్కడా దుర్వినియోగం చేయనని హామీ ఇచ్చారు. అలాగే, గ్రామంలో ఏ కుటుంబంలోనైనా దురదృష్టవశాత్తు మరణం సంభవిస్తే తన వంతు సహాయంగా బియ్యం అందజేస్తానని, ఈ హామీలన్నింటిని పాన్‌పేపర్‌పై రాసి ఆంజనేయస్వామి ఆలయంలో సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఉచిత సన్న బియ్యం ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు సౌకర్యం ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ వంటి పథకాలను అమలు చేసిందని గుర్తుచేశారు. అధికార పార్టీకి చెందిన సర్పంచ్ గెలిస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామాభివృద్ధే లక్ష్యంగా కట్టుబడి పని చేస్తానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని గడ్డి శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు

